



# ఘనంగా శ్రీ మద్ విరాట్ విశ్వకర్మ 18వ యజ్ఞ మహోత్సవం..





**తెలంగాణవీణ/కాప్రా:** విశ్వబ్రాహ్మణ సంఘం కాప్రా సర్కిల్ ఆధ్వర్యంలో ఆదివారం విశ్వశాంతికై శ్రీమద్ విరాట్ విశ్వకర్మ 18వ యజ్ఞ మహోత్సవము హెబ్బీకాలనీ ఫస్టుఫేస్ ప్లే గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించారు. శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల విగ్రహానికి ప్రత్యేక పూజ పూలంకరణ అనంతరం విశ్వకర్మ జెండా ఆవిష్కరించి యజ్ఞ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి , గొల్లూర్ అంజయ్య, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు పోలిపాక అంజయ్య, బీజేపీ అధికార ప్రతినిధి మణిగంటి రాంప్రదీప్ లు పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం చైర్మన్ కె.లక్ష్మీనారాయణచారి, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ చారి, అధ్యక్షులు మల్లికార్జున చారి, ప్రధానకార్యదర్శి మురళి చారి, కోశాధికారి శ్యాంసుందర్, యజ్ఞ కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ చారి, ప్రధాన కార్యదర్శి ఈశ్వర చారి, కోశాధికారి ప్రభాకరాచారి వివిధ కాలనీల ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి గాంధీ పార్క్‌లో మండపం పూజ ప్రారంభం..

### - జై భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నీరుగొండ జగదీష్ గౌడ్



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం జై భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ మల్కాజ్గిరి అధ్యక్షుడు నీరు గొండ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి గాంధీ పార్క్ లో మండపం పూజను ప్రారంభించారు. నిర్వాహకులు ఎన్.నాగేందర్ గౌడ్,ఎ. సురేష్, కేశౌ దాదా,ఎన్.అనిల్ గౌడ్, కోటేశ్వర్, నవీన్, శ్రీకాంత్, రజనీ.గౌడ్,నల్లవెల్లి రాజు, సుమంత్,జ్ఞానేశ్వర్,బి.అనిల్ గౌడ్,సంకూరి సాయి,రాము,శ్రీనివాస్ గుప్త,రామకృష్ణ గుప్త, ,భాను, అనుదీప్, అభిషేక్, అరవింద్, బి.అరవింద్, రాహుల్, రోహిత్, శ్రీకాంత్,ఆదిత్య పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల ,సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తా...

### - వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు వినయ్: అన్నదాన కార్యక్రమం





**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు వినయ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మల్కాజిగిరి జి ఎచ్ ఎం సి కార్యాలయం వద్ద జన్మదిన వేడుకలను వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వికలాంగుల పోరాట సమితి సభ్యులు వినయ్ కు శుభాకాంక్షలు తెలిపారు.వినయ్ మాట్లాడుతూ కమిటీ సభ్యులు అందరూ కలిసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వికలాంగుల సంక్షేమం కోసం ,వికలాంగుల హక్కుల కోసం, వికలాంగుల అభివృద్ధి కోసం వారి సమస్యల పరిష్కారం కోసం నేను చేస్తున్న సేవకు కృతజ్ఞతతో అన్నదానం చేయుంచడం చాలా సంతోషంగా ఉందన్నారు. సుమారు వంద మందికి అన్నదానం చాలా సంతోషకరమన్నారు. కార్యక్రమం చేయడంతో నా పైన మరింత బాధ్యత పెరిగిందని అన్నదానం కార్యక్రమం లో లక్ష్మి, వెంకటేష్ ,రజిత శోభా జ్యోతి ,విజయ ,తదితరులు పాల్గొన్నారు.

# 2.75 లక్షల ధరపలికిన మహాగణపతినగర్ కాలనీ గణపతి లడ్డు

### - వేలంపాటలో లడ్డును కైవసం చేసుకున్న బాద శ్రీనివాస్ దంపతులు



**తెలంగాణ వీణ/నాచారం:** మహాగణపతి నగర్ కాలనీలో గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఉత్సవాల సందర్భగా ప్రతి రోజు గణనాధునికి వందలాది మంది. దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేశ్ ఉత్సవాల ముగింపు సందర్భంగా గణేశ్ మండపం వద్ద జరిగిన గణనాధుని'టడ్డు వేలం పాటలో పలువురు భక్తులు పాల్గొన్నారు. చివరగా లడ్డును రెండులక్షల 75 వేల రూపాయలకు స్థానిక కాలనీ వాసి బాద శ్రీనివాస్. చంద్రలేఖ దంపతులు అధిక ధరకు పాటపాడి కైవసం చేసుకున్నారు. లడ్డును దక్కించుకున్న బాద శ్రీనివాస్, చంద్రలేఖ దంపతులకు కాలనీవాసులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఉత్సవ కమిటి సభ్యులు జంగారెడ్డి. ఉమారెడ్డి, జీవన్, నర్సింహగౌడ్. పరమేశ్. కుర్మన్న, కృష్ణారెడ్డి, బాద ల వారిక. రీతురాజ్, బాదతరుణికలతో పాటు అనేకమంది కాలనీవాసులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీరాముని దర్శనం: గ్రేటర్ మేయర్ విజయలక్ష్మి, మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** గ్రేటర్ మేయర్ గద్వాల విజయలష్మి తో కలిసి అయోధ్య లో శ్రీరామ చంద్రమూర్తి ని ఆదివారం మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఓ ఎస్ డి విజయకృష్ణ, అఖిల్ ఇతర కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# భవిష్య ప్రణాళికలపై నారాయణ విద్యాసంస్థల సెమినార్

**తెలంగాణ వీణ/నాచారం:**మల్లాపూర్ నోమా ఫక్షన్ హాల్ నందు నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో కెరియర్ గైడెన్స్ కార్యక్రమము చాలా ఘనంగా జరిగింది. పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు భవిష్యత్ లో ఏం చదవాలి? ఎక్కడ చదవాలి? ఎంత చదవాలి ? అన్న విషయంలో పాటు భారత దేశంలో గల ఉన్నత కళాశాల వివరాలు మరియు ఆ కళాశాలలో ఏ ర్యాంకు వస్తే సీటు దొరుకుతుంది అన్న వివరాలు పూర్తిగా వివరించి చెప్పడం జరిగింది.ప్రతి తల్లిదండ్రికి తమ పిల్లల భవితకు ఎంత ఆలోచన చేస్తారో అంత కార్యరూపానికి ఈ కార్యక్రమం సహాయపడేలా అన్నింటిని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముందుగా విశిష్ట అతిథిగా విచ్చేసిన పవన్ కుమార్ శర్మగారు.ఐ ఐ టి, నీట్ ల గురించి పూర్తి వివరాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నారాయణ పాఠశాలల ఎజీఎమ్ బాలపరమేశ్వర్ కళాశాలల ఎజీఎమ్ శ్రీనివాసరెడ్డి, దీపక్ లు పాల్గోన్నారు.బోడుప్పల్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ, ఉపాధ్యాయబృందము పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థినీ విద్యార్డుల తల్లిదండ్రులందరూ పాల్గోని ఎన్నో విషయాలు తెలుసుకున్నామని చాలా ఉపయోగ కరమైన కార్యక్రమమని చెప్పడం జరిగింది.




# సిపిఐఎమ్ నాచారం శాఖా మహాసభ నూతన కార్యదర్శిగా పి గణేష్ ఏకగ్రీవంగా ఎన్నిక

**తెలంగాణ వీణ/నాచారం:**నాచారం శాఖా మహాసభ ఈరోజు నాచారం పార్టీ కార్యాలయంలో జరిగింది ఈ గణేష్ మాట్లాడుతూ మొట్టమొదట సంతాప తీర్మానం ప్రవేశ పెట్టడం జరిగింది సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలతో పూలతో నివాళులర్పించి పార్టీ సభ్యులందరూ సంతాపం తెలియజేశారు సిపిఎం పార్టీ ఆల్ ఇండియా పార్టీ మహాసభల షెడ్యూలు ప్రకారం నాచారం మహాసభ ఈరోజు నాచారం ఆఫీసులో నిర్వహించడం జరిగింది ఈ సభను ఉద్దేశించి గణేష్ మాట్లాడుతూ రాజకీయ పరిస్థితులు పార్టీ ఎన్నికల ఎత్తుగడ పార్టీ పరిస్థితులు పార్టీ ఎన్నికల్లో ఓటింగ్ శాతం తగ్గిందని దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలు బలహీనమయ్యాయి ఈ క్రమంలో సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటు అని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుని పోవాలని ఆయనకు ఘన నివ్వాలని అన్నారు. భవిష్యత్తులో బాబా నగర్ దుర్గా నగర్ ఇందిరానగర్ ఎర్రగుంట పాత నాచారం హెచ్ఎంటి నగర్ గతంలో ఉన్న సంబంధాలను తిరిగి తెచ్చుకొని విస్తృతంగా ప్రజా సమస్యల పరిష్కారం కొరకై పనిచేయాలని తెలియజేయడం జరిగింది నిత్యం ప్రజలతో అంటిపెట్టుకొని ఉండి ప్రజా సమస్యలపై భక్తి సమస్యలకై పోరాటాలు ఆందోళన చేయాలని పిలుపునివ్వడం జరిగింది పార్టీకి తిరిగి పునర్ వైభవం వచ్చే దిశగా కృషి చేయాలని కోరడం జరిగింది ఆ తర్వాత సర్కిల్ కమిటీకి డెలిగేట్స్ ఎన్నుకోవడం జరిగింది మండల కమిటీ సభ్యులు బివి సత్యనారాయణ, కొండల్ రెడ్డి, పార్టీ సభ్యులు ఈ ప్రభాకర్, నూర్జహాన్ ,సరోజ,బి శ్రీనివాస్, రాంబాబు సుదీర్, మణెమ్మ, కే రామకృష్ణ, ఏం రాజు నాగమణి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన చైర్మన్ చంద్రారెడ్డి



**తెలంగాణవీణ/కీసర:** నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచనలేకుండా పనిచేస్తానని మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు ఎలిఫెంట్ ఎంక్లేవ్ కాలనీ లో రూ. 45 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ, రూ.30 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఛైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ ప్రజలకు కావల్సిన మౌలిక సదుపాయాలను మెరుగుపర్చేందుకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. వైస్ ఛైర్మన్ బండారి మల్లేశ్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ ఎలిజాల నాగేశ్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు క్యాసారం అశోక్ గౌడ్, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చెన్నై తెలంగాణ బతుకమ్మ సంబరాల ఆహ్వానం బీజేపీ జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న..

**తెలంగాణ వీణ/తార్నాక:**బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న ను తమిళనాడు చెన్నై తెలంగాణ సంఘం బతుకమ్మ సంబరాలకు ఆహ్వానించిన తెలంగాణ సంఘం నాయకులు గౌరవ అధ్యక్షులు అంజయ్య పరశురాములు సిహెచ్ శ్రీనివాస్ ఎస్ కే షఫీ సిహెచ్ నరసింహ ఎన్ అశోక్ సి అంజయ్య సిహెచ్ గిరి సిహెచ్ రామ్మూర్తి ఎన్ అశోకూ తమిళనాడు కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శిమల్లికంటి రమేష్ అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



